रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

भारत का राजपत्र
The Gazette of India
భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | ११ मे २००९/१६ वैशखा | खण्ड १६ |
| No. 1 | New Delhi | Monday | 11 May, 2009/16 Vaishakha | Vol. 16 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 11 మే, 2009/16 వైశాఖ | సంపుటము 16 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 23rd March, 2009/13 Phalguna, 1931 Virodhi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Right to Information Act, 2005 (22 of 2005) and (2) The Commercial Documents Evidence Act, 1939 (30 of 1939) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) సమాచార హక్కు చట్టము, 2005 (2005లోని 22వ చట్టము); మరియు (2) వాణిజ్య దస్తావేజుల సాక్ష్య చట్టము, 1939 (1939లోని 30వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వాణిజ్య దస్తావేజుల సాక్ష్య చట్టము, 1939
## (1939లోని 30వ చట్టము)

[26 సెప్టెంబరు, 1939]

*కొన్ని వాణిజ్య దస్తావేజుల విషయంలో సాక్ష్య శాసనమును సవరించుటకైన చట్టము.*

కొన్ని వాణిజ్య దస్తావేజుల విషయంలో సాక్ష్య శాసనమును సవరించుట ఉపయుక్తమైనందున,

ఇందుమూలంగా ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది:-

1.(1) ఈ చట్టాన్ని వాణిజ్య దస్తావేజుల సాక్ష్య చట్టము, 1939 అని పేర్కొన వచ్చును.

(2) ఇది 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము భాగము 'బి' రాజ్యాలలో చేరియుండిన రాజ్య క్షేత్రాలు మినహా యావద్భారత దేశానికి విస్తరించును.

సంగ్రహనామము, మరియు విస్తరణ.

2. భారత సాక్ష్య చట్టము, 1872లో ఏమియున్నప్పటికిని, అనుసూచిలో చేర్చిన ఏదేని దస్తావేజులో మామూలుగా చెప్పబడెడి విషయాలను గూర్చి అట్టి దస్తావేజులో చేసిన వివాదాంశ సంగతులను గూర్చి లేక సంబద్ధ సంగతులను గూర్చి చేసిన కథనములు, ఈ చట్టపు భావపరిధిలో స్వయంగా సంబద్ధ సంగతులగును.

అనుసూచిత దస్తావేజులలోని సంబద్ధ సంగతుల కథనములు, స్వయం సంబద్ధ సంగతులగుట. 1872లో 1వది.

3. భారత సాక్ష్య చట్టము, 1872 ప్రయోజనముల నిమిత్తం మరియు అందులో ఏమి యున్నప్పటికిని, న్యాయస్థానము, సందర్భానుసారంగా అనుసూచిలోని భాగము 1లో లేక భాగము 2లో చేర్చబడిన దస్తావేజుగా, మరియు సముచిత ప్రాధికారం ద్వారా లేదా దాని క్రింద తగురీతిగా రూపొందించబడినదిగా తాత్పర్యమిచ్చు ఏదేని దస్తావేజును అట్లు రూపొందించబడినదనియు అందులోని కథనములు నిర్దుష్టమైనవనియు-

(ఏ) అనుసూచి యొక్క భాగము 1లో చేర్చబడిన దస్తావేజులకు సంబంధించి ఆ చట్టపు భావ పరిధిలో పురోభావన చేయవలెను,

(బీ) అనుసూచిలోని భాగము 2లో చేర్చబడిన దస్తావేజులకు సంబంధించి ఆ చట్టపు భావపరిధిలో పురోభావన చేయవచ్చును.

దస్తావేజుల యదార్థతను గురించిన పురోభావన. 1872లో 1వది.

4. అనుసూచిలో "గుర్తింపు పొందిన వాణిజ్య మండలి" (ఛాంబర్ ఆఫ్ కామర్స్) అనగా ఆ మండలి ఉన్నట్టి దేశపు ప్రభుత్వం మూలస్థాన ధృవపత్రములను జారీచేయుటకు సమర్థత కలిగినదిగా గుర్తించినట్టి వాణిజ్య మండలి అని అర్థము; ఈ పదపరిధిలో అదేవిధంగా గుర్తింపు పొందిన ఏదేని ఇతర అసోసియేషన్ కూడ చేరియుండును.

నిర్వచనము.

## అనుసూచి

(పరిచ్ఛేదములు 2 మరియు 3 చూడుడు)

### భాగము - 1

ఏ దస్తావేజులకు సంబంధించి న్యాయస్థానము "పురోభావన చేయవలెనో" ఆ దస్తావేజులు:-

1. లాయిడ్స్ షిప్పింగ్ రిజిష్టరు.
2. లాయిడ్స్ డెయిలీ షిప్పింగ్ ఇన్ డెక్స్.
3. లాయిడ్స్ లోడింగ్ లిస్ట్.
4. లాయిడ్స్ వీక్లీ కాజువాల్టీ రిపోర్ట్స్.
5. మాన్ చేష్టర్ షిప్ కెనాల్ కంపెనీకి సరకులను అందజేసిన ధృవపత్రం.
6. బ్రిటీష్ షిప్ చే ఉంచబడిన అఫిషియల్ లాగ్ బుక్కు, అనుపూరక అఫిషియల్ లాగ్ బుక్కు మరియు అఫిషియల్ వైర్ లెస్ లాగ్.
7. రిజిస్ట్రీ ధ్రువపత్రము, సురక్ష ధ్రువపత్రము, సురక్ష రేడియో టెలిగ్రాఫ్ ధ్రువపత్రము, మినహాయింపు ధ్రువపత్రము, సర్వే ధ్రువపత్రము, సర్వే ప్రఖ్యానము, అంతర్జాతీయ లోడ్ లైన్ ధ్రువపత్రము, భారతీయ లోడ్ లైన్ ధ్రువపత్రము, సురక్షితము కానిదిగా తాత్కాలికంగా నిరోధించబడిన షిప్పు యొక్క సర్వే రిపోర్టు, సర్వే చేసిన పిమ్మట సురక్షితముకానిదిగా ప్రఖ్యానింపబడిన షిప్ మాస్టరుపై తామీలు చేయవలసిన సర్వే రిపోర్టు, డాకింగు ధ్రువపత్రము, సముద్ర జీవన సురక్షకైన అంతర్జాతీయ కన్వెన్షన్, 1929లోని 56వ అనుచ్ఛేదం క్రింద జారీ అయిన జ్ఞాపన (మెమోరాండం).
8. భారత వాణిజ్య ఓడ రవాణా చట్టము, 1923 క్రింద జారీచేసిన 'ఏ' మరియు 'బీ' ధ్రువపత్రములు.
9. సముద్ర భీమాకు సంబంధించిన ఈ క్రింది దస్తావేజులు; అవేవనగా భీమా పాలసీ, ప్రీమియమ్ రసీదు, భీమా ధ్రువపత్రము మరియు భీమా కవరు నోటు.
10. వాణిజ్య శాఖలోని, వాణిజ్య సముద్రయాన విభాగపు 1938లోని సర్క్యులరు సంఖ్య 2 క్రింద సముచిత ప్రాధికారి జారీ చేసినట్టి నాటు పడవ యొక్క నష్టమునకు సంబంధించిన ధ్రువపత్రము.
11. ఓడ సొంతదారు యొక్క దాయిత్వముపై ప్రభావంపడగల పరిస్థితులకు సంబంధించి నోటరి పబ్లికు లేక తగురీతిగా ప్రాధికారం పొందిన ఇతర అధికారి సమక్షమున ఓడ మాస్టరు చేసిన ఆక్షేప ధృవీకరణ.
12. ఓడలలో లేక వాయు యానములలో తీసుకొనిపోబడు రేడియో-టెలిగ్రాఫ్ పరికరముల కొరకైన లైసెన్స్ లేక పర్మిటు.

13. ఏదేని వాయుయానమునకు అది ఏ దేశానికి చెందినదో ఆ దేశ ప్రభుత్వం ఇచ్చిన రిజిస్ట్రీ ధ్రువపత్రము.

14. ఏదేని వాయుయానము యొక్క ప్రయాణయోగ్యతను గూర్చి అది ఏ దేశానికి చెందినదో ఆ దేశ ప్రభుత్వం గాని ఆ దేశ ప్రభుత్వ ప్రాధికారం క్రింద గాని ఇచ్చిన లేక శాసనమాన్య మొనర్చిన వాయు ప్రయాణ యోగ్యతా ధ్రువపత్రము.

15. వాయుయాన సిబ్బంది యొక్క సమర్థతను గూర్చి వారు ఏ దేశానికి చెందిన వారో ఆ దేశ ప్రభుత్వం గాని ఆ దేశ ప్రభుత్వ ప్రాధికారం క్రిందగాని ఇచ్చిన లేక శాసనమాన్యమొనర్చిన లైసెన్సులు మరియు ధ్రువపత్రములు.

16. ఈ విషయంలో ప్రభుత్వం నుండి ప్రాధికారం పొందిన సమర్థ ప్రాధికారి జారీ చేసిన గ్రౌండ్ ఇంజనీయర్ల లైసెన్సు.

17. ఓడలో ఎక్కించిన లేక ఆపి ఉంచిన సరుకుల బాపతు కాన్సులరు ధ్రువపత్రము, మూలస్థాన కాన్సులరు ధ్రువపత్రములు మరియు కాన్సులరు (ఇన్ వాయిస్) పట్టిక.

18. గుర్తింపు పొందిన వాణిజ్య మండలి లేక భారతీయ లేక బ్రిటీష్ కాన్సులరు అధికారి లేక భారతీయ లేక బ్రిటీష్ వ్యాపార కమీషనరు లేక ఏజెంటు జారీచేసిన (కానీ కేవలం సాక్ష్యాంకనం మాత్రమే చేసినదికాదు) సరుకుల మూలస్థాన ధ్రువపత్రము.

19. కస్టమ్స్ సుంకం చెల్లించినందులకు కస్టమ్స్ ప్రాధికారి తగురీతిగా ఇచ్చిన రసీదు.

20. సరుకులను నిలువచేయుటకు, రవాణా చేయుటకు లేక వాటికి సంబంధించిన ఇతర సేవల కొరకు ఫీజులు, బకాయిలు, రవాణా లేక ఇతర ఛార్జీలను తెలుపుచు, ఓడరేవు, డాక్, నౌకాశ్రయము, రేవు సుంకం లేక గిడ్డంగి ప్రాధికారి లేక రైల్వే కంపెనీ జారీచేసిన అనుసూచి.

21. గుర్తింపు పొందిన వాణిజ్య మండలి జారీచేసిన టన్నుల భారపు అనుసూచి మరియు చేసిన సేవల కొరకు ఫీజులు, కమీషను లేక ఇతర ఛార్జీల అనుసూచి.

22. 'ఇండియన్ రైల్వే కాన్ఫరెన్సు అసోసియేషను కోచింగు అండ్ గూడ్సు టారిఫ్స్' అనబడే ప్రచురణ.

23. ఇండియన్ కంపెనీస్ చట్టము, 1913 (ఇప్పుడు భారత కంపెనీల చట్టము, 1956 చూడుడు) క్రింద ఫైలుచేసిన ఏదేని కంపెనీ సంస్థాపన పత్రమునకు లేక అసోసియేషను అనుచ్ఛేదములకు కంపెనీల రిజిస్ట్రారు ధ్రువీకరించిన నకలు. 1956 లోని 1వది

24. వినిమయపత్రము యొక్క అనాదరణను గూర్చి నోటరీ పబ్లికు లేక తగురీతిగా ప్రాధికారం పొందిన ఇతర అధికారి సమక్షమున చేసిన ఆక్షేప ధ్రువీకరణ, ఆక్షేప సూచన మరియు ధ్రువీకరణ.

107-2

## భాగము-2

ఏ దస్తావేజులకు సంబంధించి న్యాయస్థానము "పురోభావన చేయవచ్చునో" ఆ దస్తావేజులు:-

1. (i) ఎక్కించిన సరుకును గురించి, లేక
   (ii) ఎక్కించిన బొగ్గు పరిమాణమును ధ్రువీకరించుచు; లేక
   (iii) డెక్ ద్వారాల భద్రతను గురించి
   సమర్థ ప్రాధికారి ఇచ్చిన సర్వే రిపోర్టు.

2. ఏదేని విదేశీ ఓడచే ఉంచబడిన అఫీషియల్ లాగ్ బుక్కు అనుపూరక అఫీషియల్ లాగ్ బుక్ మరియు అఫీషియల్ వైర్ లెస్ లాగ్.

3. ఓడరేవు, డాక్, నౌకాశ్రయము లేక రేవుసుంకం ప్రాధికారిచేగాని లేక అట్టి ప్రాధికారి ప్రాధికారం క్రింద గాని జారీచేసిన డాక్ ధ్రువపత్రము, డాక్ చలాన్, డాక్ రసీదు లేక వారంటు, ఓడరేవు గిడ్డంగి ధ్రువపత్రము, లేక వారంటు.

4. సరుకులను ఓడ రవాణా చేయుటకు గాని అందజేయుటకుగాని స్వీకరించుటపై నియంత్రణ కలిగియున్న ఓడరేవు, డెక్, నౌకాశ్రయము, రేవు సుంకం లేక ఇతర ప్రాధికారి ఆ సరుకులను ఓడలోనికి ఎక్కించిన, స్వీకరించబడుటకై సరుకులు చేరిన,జలయానము చేరిన లేక సరుకులు స్వీకరించబడిన లేక అందజేయబడిన తేదీకి లేక ఆ సమయమునకు సంబంధించి లేక జలయానములను నిలుపుటకై వసతిని కేటాయించుటకు సంబంధించి జారీచేసిన ధ్రువపత్రము.

5. ఏదేని రవాణా-సరకుల విషయంలో బకాయీల చెల్లింపును, వాటి తూకమును, కొలతను మరియు ఆ సరుకులను ఆపి ఉంచుటను తెలుపుచు ఓడల రేవు ప్రాధికారి జారీచేసిన ఎగుమతి దరఖాస్తు.

6. ఏదేని రవాణా సరుకుల తూకమును లేక కొలతను తెలుపుచు కాన్ఫరెన్స్ లైన్స్‌కు చెందిన అధికారిక మాపకుడు (అఫీషియల్ మెజరర్) గాని ప్రమాణం చేసిన లేక లైసెన్స్ పొందిన మాపకుడుగాని లేక, గుర్తింపు పొందిన వాణిజ్యమండలి గాని జారీచేసిన ధ్రువపత్రం లేక రసీదు.

7. జలయానముల రాకపోకలను తెలుపుచు ఓడరేవు ప్రాధికారి జారీచేసిన రిపోర్టులు, మరియు ప్రచురణలు, అట్టి రాకపోకలకు సంబంధించి ఆ ప్రాధికారి జారీచేసిన ధ్రువపత్రములు.

8. ఎగురుట సురక్షితమైనదని లైసెన్స్ పొందిన గ్రౌండ్ ఇంజినీయర్ సంతకము చేసిన ధ్రువపత్రము.

9. వాయుయానం విషయంలో సొంతదారు లేక ఆపరేటరు నిర్వహించెడి వాయు యాన లాగ్ బుక్కు, ప్రయాణ లాగ్‌బుక్కు మరియు లాగ్ బుక్కు.

10. సార్వజనిక రవాణా వాయుయానంలో కొనిపోవు ప్రయాణీకుల జాబిత లేక సరుకుల జాబిత.

11. స్టీమ్ షిప్ కంపెనీ లేక వాయు రవాణా కంపెనీ జారీచేసిన ప్రయాణీకుని టికెట్టు.

12. వాయుమార్గమున కొనిపోవు సరుకుల విషయంలో ఏదేని వాయు రవాణా కంపెనీ జారీచేసిన వాయు రవాణా సరుకు చీటి మరియు సామాను తనిఖీ పత్రము; వాహకుడు తన వద్ద ఉంచుకొనెడి దాని ఎదురు ప్రతి లేక రెండో ప్రతి.

13. వాయుయాన లోడ్ పత్రం.

14. కస్టమ్స్, ఎక్సైజ్, ఓడరేవు, డాక్, నౌకాశ్రయము లేక రేవు సుంకం ప్రాధికారిచే గుర్తింపబడిన గిడ్డంగి స్టోరేజి వారంటు.

15. సరుకులు ముట్టినట్లు తెలుపుచు ఏదేని ఓడరేవు, డాక్, నౌకాశ్రయము రేవు సుంకం లేక గిడ్డంగి ప్రాధికారి గాని రైల్వే లేక స్టీమ్ షిప్ కంపెనీ గాని ఇచ్చిన రసీదు.

16. కస్టమ్స్ లేక ఎక్సైజు ప్రాధికారి జారీచేసిన కస్టమ్స్ లేక ఎక్సైజు పాస్ మరియు కస్టమ్స్ లేక ఎక్సైజు పర్మిట్ లేక ధ్రువపత్రము.

17. గుర్తింపు పొందిన వాణిజ్య మండలి జారీచేసిన అపరిహార్య ఘటనా (ఫోర్స్ మాజ్యూరీ) ధ్రువపత్రము.

18. రవాణా నిమిత్తం కంపెనీకి అప్పగించిన సరుకులు ముట్టినట్లుగా సరుకు రవాణాదారుకు (కన్‌సైనరుకు) రైల్వే లేక స్టీమ్ షిప్ కంపెనీ ఇచ్చిన రసీదు.

19. తంతి మరియు తపాలశాఖ ఇచ్చిన రసీదు.

20. గుర్తింపు పొందిన వాణిజ్య మండలి, ఏదేని సరుకుల నాణ్యత సైజు, తూకము లేక విలువ, నూలుకౌంటుకు లేక నూలులోను ఇతర సరుకులలోను ఉన్న తేమ శాతానికి సంబంధించి జారీచేసిన ధ్రువపత్రము లేక సర్వే అధినిర్ణయం.

21. ఏదేని కంపెనీ ఇండియా కంపెనీస్ చట్టము, 1913 క్రింద (ఇప్పుడు భారత కంపెనీల చట్టము, 1956ను చూడుడు) మరియు దాని క్రింద చేసిన నియమ-ముల క్రింద కంపెనీల రిజిస్ట్రారు వద్ద ఫైలు చేసిన బాలెన్సు షీటు లాభ నష్టాల లెక్క, ఆడిట్ రిపోర్టుకు సదరు రిజిస్ట్రారు ధ్రువీకరించిన నకలు. 1956లోని 1వది.

టి.కె. విశ్వనాథన్,

కార్యదర్శి, భారత ప్రభుత్వము.